# మారనున్న తాండూరు పట్టణ రూపురేఖలు

**- పార్టీలకు అతీతంగా వార్డుల అభ్యున్నతి**

**- గల్లీ గల్లీకి పైలట్‌లో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి**



గల్లీగల్లీకి పైలట్ కార్యక్రమంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

**తాండూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** గతంలో ఎన్నడు లేని విధంగా తాండూరు పట్టణ రూపురేఖలు మార్చి చూపిస్తామని స్థానిక ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తాండూరు పట్టణంలో గల్లీ గల్లీకి పైలట్ కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి పాల్గొని ఒక్కో వార్డుకు రూ. 1 కోటి చొప్పున మంజూరు చేసిన నిధులతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఉదయం నుండి ప్రారంభించిన గల్లీ గల్లీకి పైలట్ కార్యక్రమం రాత్రి వరకు కొనసాగింది. మొదటి రోజు పట్టణంలోని 19 వార్డులలో సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ.. తాండూరు ప్రాంతాన్ని గత 40 ఏండ్లుగా ఏ నాయకుడు చేయలేని అభివృద్ధిని నాలుగేళ్లలో చేసి చూపిస్తున్నామని అన్నారు. ప్రతి వార్డులో రూ.1కోటి నిధులతో సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం, అంగన్‌వాడి భవనాల నిర్మాణం తదితర అభివృద్ధి చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మోసపూరిత వాగ్దానాలు చేసే నాయకులను నమ్మవద్దని అన్నారు. గతంలో వారు తాండూరు పట్టణంలో ఏం అభివృద్ధి చేశారో నిలదీయాలని సూచించారు. పార్టీలకు అతీతంగా వార్డుల అభివృద్ధి చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మరో మూడు నెలల్లో తాండూరు పట్టణ రూపురుఖలు మారబోతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ పట్లోళ్ల దీపా, పట్టణ అధ్యక్షులు అప్పు (నయ్యూం), బిఆర్ఎస్ నాయకులు పట్లోళ్ల నర్సింలు, శ్రీనివాస్‌చారి, వెంకట్‌రెడ్డి, ఎం.శ్రీనివాస్, సంతోష్‌గౌడ్, హరిగౌడ్, ఆయా వార్డు కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు శామీర్‌పేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**శామీర్‌పేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** శామీర్‌పేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం 29న శనివారం ఉదయం 11గంటలకు జరుగుతుందని శామీర్‌పేట మండల ఎంపిడిఓ జి.వాణి తెలిపారు. శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ హాల్‌లో ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరుగనుంది. ఈ సర్వసభ్య సమావేశంలో మండల జడ్పీటిసి, ఉపాధ్యక్షురాలు, ఎంపిటిసిలు, కోఆప్షన్‌మెంబర్, గ్రామాల సర్పంచులు, మండల, గ్రామ స్థాయి సంబంధిత అధికారులు పాల్గొననున్నారు. ఈ సర్వసభ్య సమావేశంకు ప్రజాప్రతినిధులు,సంబంధిత అధికారులు మండల సర్వసభ్య సమావేశంలో చర్చించే విషయాలను ప్రస్థావించనున్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను పలువురు ప్రజాప్రతినిధులు మండల సర్వసభ్య సమావేశంలో లేవనెత్తనున్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## కానిస్టేబుల్ పరీక్షలకు ప్రత్యేక బస్సులు

**- షాద్‌నగర్ డిపో మేనేజర్ వెల్లడి**

**- పరీక్ష తేదిన ఉదయం 4 గంటలకే ప్రత్యేక బస్సులు ప్రారంభం**

**షాద్‌నగర్, ఏప్రిల్ 28, (ప్రభాతవార్త) :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 30న నిర్వహించే కానిస్టేబుల్ పరీక్షలకు అభ్యర్థులు తమ తమ పరీక్ష కేంద్రాలకు వెళ్లడానికి షాద్‌నగర్ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ఉదయం 4 గంటల నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నామని షాద్‌నగర్ డిపో మేనేజర్ శుక్రవారం మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ... హైదరాబాద్, మహబూబ్‌నగర్ వంటి దూర ప్రాంతాల్లో కానిస్టేబుల్ పరీక్షలు రాసే అభ్యర్థులు సరైన సమయానికి పరీక్ష కేంద్రాలకు వెళ్లడానికి డిపో ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నామని, అభ్యర్థులు, వారి వెంట వెళ్లే ప్రయాణీకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# అసమానతలు లేని సమాజానికి పాటుపడాలి

**-జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి**







**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** అసమానతలు లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అత్యాచారాలు నివారణ చట్టం,పౌర హక్కుల నిరోధక చట్టం అమలు తీరుపై జిల్లా నిఘా మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగ కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజా సౌకర్యాలు అందరికి అందుబాటులో ఉండాలని, ఎలాంటి వివక్షకు తావునీయకుండా అందరూ కలిసిమెలిసి ఉండేలా ముందుకు వెళ్లాలని అన్నారు.అందరికీ అన్ని రకాల అవకాశాలు కల్పిస్తూ అందరి సహకారంతో ముందుకు వెళ్దామని కలెక్టర్ పిలుపునిచ్చారు.కొందరు సమాజాన్ని విచ్చినం చేయడానికి ప్రయత్నిస్తుంటారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.ఆలయాల ప్రవేశాల్లో వివక్ష గురిచేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.గ్రామాల్లో ఏవైనా సమస్యలు సంభవించినట్లయితే సమస్యపై అందరూ కూర్చొని చర్చించి సమస్య పరిష్కార దిశగా ముందుకు సాగాలని ఆయన కోరారు.అసమానతలపై ప్రజల్లో చైతన్యాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని అదేవిధంగా ప్రజలను ఇబ్బంది పెట్టే విధంగా ప్రవర్తించే వారిపై చట్టపరంగా చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.బాధితులకు నష్టపరిహారం అందించే విషయంలో ఎలాంటి అలసత్వం వహించకుండా సంబంధిత సెక్షన్‌లో వేగవంతంగా ప్రక్రియను చేపట్టాలని అధికారులను ఆదేశించారు.సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కార్యాలయం నుండి నివేదికలు వచ్చిన రెండు రోజుల్లోనే ఆమోదించే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు.ప్రతినెల 30వ తేదిన పౌర హక్కుల దినాన్ని నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు.పౌర హక్కుల దినాన్ని సమర్థవంతంగా నిర్వహించి సమస్యలను తెలుసుకుంటామని ఆయన అన్నారు.గ్రామాల్లో నిర్వహించే ఈ కార్యక్రమానికి యువత కూడా పెద్ద ఎత్తున హాజరై ఒక లక్ష్యం దిశగా వెళ్లాల్సి ఉంటుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.పౌర హక్కుల దినం రోజున మంచి విషయాలను చర్చించి సమాజంలో ఉపయోగపడే విధంగా ముందుకు వెళ్లాలని కోరారు.గ్రామాల్లో ఎలాంటి పనిచేసిన ప్రజలకు ఆమోదయోగ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పౌర హక్కుల రోజున జరిగే కార్యక్రమానికి పోలీసు,రెవెన్యూ సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎన్ .కోటిరెడ్డి మాట్లాడుతూ...పౌర హక్కుల దినం రోజున పోలీస్ శాఖ తరపున తప్పనిసరిగా హాజరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ కేసుల విషయంలో తప్పు చేసిన వారిని వదిలిపెట్టి లేదని వారిపై తప్పనిసరిగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన అన్నారు.గ్రామాల్లో ఏవైనా సంఘటన జరిగినప్పుడు డివిఎంసి సభ్యులు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సమావేశంలో డివిఎంసి సభ్యులు సత్యవతి,యాదయ్య, రాములు,రమేష్ బాబు,జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి మల్లేష్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కోటాజీ,జిల్లా కోశాధికారి దశరథ, ఎస్సీ కార్పొరేషన్ ఈడి బాబు మోజెస్,కలెక్టర్‌రేట్ పరిపాలనాధికారి అమరేందర్‌లతో పాటు ఏఎస్‌డబ్ల్యుఓలు కె.ఉమాపతి, ఎం. వీరానందం,పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# మండల సర్వసభ్య సమావేశానికి అధికారులు రాకపోవడం విడ్డూరం

**-హాజరుకాని అధికారులపై చర్యలకు కలెక్టర్‌కు నివేదిస్తాం**

**-శంకర్‌పల్లి ఎంపిపి గోవర్ధన్‌రెడ్డి**

**శంకర్‌పల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :**

మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సర్వసభ్యసమావేశాలకు వివిధ శాఖల సంబంధిత అధికారులు హాజరుకాకపోవడం విడ్డూరమని శంకర్‌పల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు గోవర్ధన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.... గ్రామాల్లో కొన్ని సమస్యలు నెలకొని ఉన్నాయని వాటిని పరిష్కరించడానికి సంబంధిత శాఖల అధికారులు సమావేశానికి రాకపోవడం శోచనీయమన్నారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో విద్యుత్ సమస్యలు నెలకొన్నాయని, ఈ సమస్యలు సర్పంచులు ఎవరితో మొరపెట్టుకోవాలని ప్రశ్నించారు. మండల సర్వసభ్య సమావేశానికి మండల విద్యుత్ అధికారి హాజరు కాకపోవడంతో ఎంపీపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నేటి సమావేశంలో పాల్గొనని అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు నివేధిస్తామని తెలిపారు. అధికారులు మండల సర్వసభ్య సమావేశాలకు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. కాగా మండలంలోని కొన్న గ్రామాల్లో మిషన్ భగీరథ తాగునీరు సరఫరా కావడం లేదని వెంటనే మిషన్ భగీరథ నీరు సరఫరా అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలోని మీర్జాగూడ గ్రామ సమీపంఓల ఉన్న తుమ్మ చెరువులో



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

కొందరు మట్టి పోసి చెరువును కబ్జా చేస్తున్నారని రంగారెడ్డి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు, సర్పంచ్ గౌండ్ల రవీందర్‌గగౌడ్, జన్వాడ ఎంపీటీసీ నాగేందర్ ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే చెరువులో మట్టి పోయడం నిలిపివేయాలని అధికారులను కోరారు. చెరువులో మట్టి పోయడంతో తుమ్మ చెరువు కనుమరుగు అయిపోతుందన్నారు. ఫిరంగి కాలువ కాపాడడంలో ఇరిగేషన్ శాఖ అధికారులు విఫలమవుతున్నారని పద్మావతిరవీందర్‌గౌడ్ గార్డెన్ ్స యాజమాని మీర్జాగూడ సర్పంచ్ రవీందర్‌గౌడ్ తెలిపారు. తమ గార్డెన్స్ ఎదుట గుంతలు తీసి పార్కింగ్ లేకుండా చేశారన్నారు. ఇతరులు ఫిరంగి నాలనుకబ్జా చేస్తే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని సర్పంచ్ ఇరిగేషన్ అధికారులను నిలదీశారు. మహారాజ్‌పేట్‌లో అంగన్‌వాడీ వద్ద మరుగుదొడ్డి నిర్మించి సంవత్సరమైన వాటికి సంబంధించిన బిల్లులు ఇంతవరకు రాలేదని గ్రామ సర్పంచ్ దోసా ్వడ నరసింహ్మారెడ్డి తెలిపారు. పర్వేద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చుట్టూ ప్రహారీ గోడ నిర్మించాలని ఆ గ్రామ ఎంపీటీసీ వెంకట్‌రెడ్డి కోరారు. మహాలింగాపురం గ్రామంలో కూడా పాఠశాలకు ప్రహారీ గోడ లేదని వెంటనే నిర్మించాలని ఆ గ్రామ ఎంపీటీసీ యాదగిరి తెలిపారు. రేషన్ కార్డులు ఉండి బియ్యం రానివారు తమ వద్దకు వస్తే బియ్యం ఇప్పించేలా చర్యలు తీసుకుంటామని డిప్యూటీ తహసీల్దార్ ప్రియాంక తెలిపారు. వచ్చే నెల 8వ తేదీన మోకిల గ్రామంలోని రైతువేధిక వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తామని మండల వ్యవసాయాధికారి సురేష్ బాబు తెలిపారు.వేసవిలో కూరగాయల సాగు కోసం ఉద్యాన శాఖ ద్వారా టమాట, మిర్చి, కాప్సికం వంటి కూరగాయల నారును ఈసంవత్సరం ఏప్రిల్ నుండి జూన్ వరకు రాయితీలో రైతులకు ఇవ్వడం జరుగుతుందని ఉద్యానవన శాఖ అధికారి ఆశోక్ తెలిపారు. కాగా మండల సర్వసభ్య సమావేశంలో వైద్యశాఖ వారు సీపీఆర్‌పై సర్పంచులు, ఎంపీటీసీలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ చేకూర్త గోవిందమ్మ గోపాల్‌రెడ్డి, పంచాయతీరాజ్ డిప్యూటీ ఈఈ జగన్‌రెడ్డి, ఎంపీడీవో వెంకయ్య, ఎంఈవో సయ్యద్ అక్బర్, ఈవోఆర్డీ గీత, డాక్టర్ రేవతిరెడ్డి, వెటర్నరీ డాక్టర్ బెంజిమాన్, ఏపీవో నాగభూషణం, ఏపీఎం భీమయ్య, సూపరిండెంట్ రవీందర్, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన చటాన్‌పల్లి యువత



ఎమ్మెల్యే సమాక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న చటాన్‌పల్లి యువత.

**షాద్‌నగర్, ఏప్రిల్ 28, (ప్రభాతవార్త) :** రాష్ట్ర వ్యాప్తం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకార్షితులై షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని చటాన్‌పల్లి గ్రామానికి చెందిన యువత గ్రంథాలయం ఛైర్మన్ లక్ష్మీనర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున శుక్రవారం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పలువురు యువతకు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను శాలువతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్‌ను సహితం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఎంతో మంది ఆకర్శితులై పార్టీలో చేరుతున్నారని అన్నారు. పార్టీలో ఉన్నతంగా పనిచేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా నూతనంగా చేరిన యువతకు ఆయన సూచించారు. పార్టీలో చేరిన వారిలో శ్రీను, హంపి, రాఘవేందర్, చేగూరి నరేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కుమ్మరి గణేష్, రాము యాదవ్, శశిరెడ్డి, గణేష్‌గౌడ్, లడ్డు, విక్కి, నిఖిల్, ఆంజనేయులుగౌడ్, చెవిటి జంగయ్య తదితరులు ఉన్నారు.

## ఎదులాబాద్ సర్పంచ్, కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు

**-ఆర్థిక అవకతవకలపై అధికారుల చర్యలు**

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** అవినీతి, అక్రమాలకు పాల్పడిన ఎదులాబాద్ గ్రామ సర్పంచ్, కార్యదర్శులకు మేడ్చల్ జిల్లా కలెక్టర్ (డీపీఓ) షోకాజ్ నోటీసు జారీ చేశారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామపంచాయతీలో ఆర్థిక అవకతవకతలపై సర్పంచ్ కాలేరు సురేశ్, గ్రామ కార్యదర్శి ఉషలపై వార్డుసభ్యులు ఫిర్యాదులు చేయగా డిఆర్‌డిఓ పద్మజారాణి విచారణ జరిపి కలెక్టర్‌కు నివేదిక అందజేశారు. ఈమేరకు అక్రమాలపై సర్పంచ్ 10 రోజుల్లో, కార్యదర్శి 7 రోజుల్లో సంజాయిషీ ఇవ్వాలని డీపీఓ ఆదేశాలు జారీ చేశారు. కార్యదర్శి ఉష పై గతంలో విచారణ జరుపగా కలెక్టర్ ఆమెను కీసర మండలం బోగారం పంచాయతీకి బదిలీ చేయగా అక్కడ విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఎదులాబాద్ ఇంచార్జ్ కార్యదర్శిగా శామీర్‌పేట్ మండలం బొమ్మరాశిపేట్ జెపీఎస్ మణికి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆమె ఎదులాబాద్‌లో గురు, శుక్ర, శని వారాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని అధికారులు సూచించారు. కాగా ఎదులాబాద్ సర్పంచ్, కార్యదర్శి ఆర్థిక అవకతవకల వ్యవహారం మండలంలో చర్చనీయాంశంగా మారింది.

## రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుంది : మంత్రి మల్లారడ్డి



**మేడ్చల్ ఏప్రిల్28,ప్రభాతవార్త :**

రాష్ట్రం అభివృద్ధిలో దూసుకుపోతుందని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని మేడ్చల్ పట్టణంలో 66లక్షలతో నిర్మాణం చేపట్టిన ప్రైమరీ అగ్రికల్చర్ కో ఆపరేటివ్ సొసైటీ,గోడాన్స్,షాపింగ్ కాంపెక్స్,గోల్డ్ లాకర్ కార్యాలయ భవనంను మంత్రి మల్లారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...మేడ్చల్‌ను అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని దేశంలో ఎక్కడ లేని విధంగా సిఎం కెసిఆర్ తెలంగాణ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.

**గౌడవెల్లి గ్రామంలో :** మండల పరిధిలోని గౌడవెల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గుండ్లపోచంపల్లి నుండి గౌడవెల్లి వరకు 2.70కోట్లతో బిటి రోడ్డు పనులకు మంత్రి మల్లారెడ్డి శంకుస్థాపన చేశారు.అదేవిధంగా మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో 2.40 కోట్లతో నూతన మేడ్చల్ జిల్లా వ్యవసాయ మార్కెట్ కార్యాలయం మరియు కాంప్లెక్స్ భవనం నిర్మాణ పనులకు ప్రజాప్రతినిధులతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పిచైర్మన్ శరత్ చంద్రరెడ్డి,జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్,పాక్స్ చైర్మన్ రందిర్ రెడ్డి,పాక్స్ కమిటీ సభ్యులు,రైతు బందు అధ్యక్షుడు నందరెడ్డి,ఎంపిపి రజీత రాజా మల్లారెడ్డి,జడ్పిటిసి శైలజ విజేందర్ రెడ్డి,మున్సిపాలిటీ చైర్‌పర్సన్ లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి ,దీపక నర్సింహా రెడ్డి,వైస్ చైర్మన్ ప్రభాకర్ ,మేడ్చల్ గుండ్లపోచంపల్లి కౌన్సిలర్,ఎంపిటిసిలు,సర్పంచ్‌లు కోఆప్షన్ సభ్యులు,మండల పార్టీ అధ్యక్షుడు దయానంద్ యాదవ్,మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షుడు శేఖర్ గౌడ్,నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుకు గ్రామాలను ఎంపిక చేయాలి

**- కలెక్టర్ నారాయణ రెడ్డి**

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ అవార్డులకు గ్రామాలను ఎంపిక చేయాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.శుక్రవారం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ అవార్డులకు గ్రామాల ఎంపికపై డిఆర్డిఓ,జడ్పీసీఈఓ,డిపిఓ ,ఎంపిడివోలు,ఎంపిఓలతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ....గ్రామ పంచాయతీలలో వ్యక్తిగత మరుగుదొడ్లు,ఇంకుడు గుంతలు,మురికి కాలువలు పారిశుధ్య పనులు చేపట్టి ఆదర్శంగా ఉన్న గ్రామాలను అవార్డులకు ఎంపిక చేయాలన్నారు.జిల్లాలోని 566 గ్రామ పంచాయతీలకు నుండి మండలానికి 5 గ్రామపంచాయతీల చొప్పున ఎంపిక చేసి జిల్లా స్థాయికి పంపాలని తెలిపారు.రాష్ట్రస్థాయికి జిల్లా నుండి 15 గ్రామ పంచాయతీలను ఎంపిక చేసి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.గ్రామాల్లో మిగిలిపోయిన పనులను ఎంపిడివోలు, ఎంపిలు, ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పనులు చేపట్టాలని అదేవిధంగా మండలానికి ఒకరిని ప్రత్యేక అధికారులుగా నియామకం చేసి సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో చురుకైన జిల్లా అధికారులను భాగస్వాములను చేయాలని కలెక్టర్ తెలిపారు.టెలికాన్ఫరెన్స్‌లో జడ్పీసీఈవో జానకి రెడ్డి,డిఆర్‌డిఓ కృష్ణ,డిపిఓ తరుణ్ కుమార్‌లతో పాటు ఎంపిడివోలు ,ఎంపిలు పాల్గొన్నారు.

# బిజెపికి వ్యతిరేకంగా పోరాడదాం

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్.బాలమల్లేశ్**

**-శామీర్‌పేటలో జరిగిన సిపిఐ ఇంటింటికి పాదయాత్ర కార్యక్రమం**

**శామీర్‌పేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**

రాజ్యాంగ వ్యవస్థకు విఘాతం కల్గిస్తూ పాసిస్తూ పాలన కొనసాగిస్తున్న బిజెపికి వ్యతిరేకంగ దేశవ్యాప్తంగ పోరాడుదామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు ఎన్.బాలమల్లేశ్ పిలుపునిచ్చారు. శుక్రవారం శామీర్‌పేట గ్రామంలో ఇంటింటికి సిపిఐ పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు ఎన్.బాలమల్లేశ్ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రసాధించిన లౌకిక వ్యవస్థకు విఘాతం కల్గిస్తూ హిందూ మతాన్ని హిందుత్వంగ మారుస్తున్నారని ఆయన విమర్శించారు. అంబేద్కర్ విరచిత రాజ్యాంగ స్థానంలో మనువాద రాజ్యాంగాన్ని అమలు చేసేందుకు బిజెపి ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు. మతాలు, కులాలు, భాషల పేరుతో విద్వేశాలు రెచ్చగొడుతున్నారని ఆయన విమర్శించారు. నిరంకుశపాలన విధానంపై పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇండ్ల స్థలాలు, డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు అందించటంలో విఫలమైందని విమర్శించారు. దళితులకు మూడు ఎకరాల భూపంపిణీ చేయాలని, దళితబంధు అందరికి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ కార్యవర్గసభ్యులు దశరథ, శంకర్, లక్ష్మి, మండల నాయకులు నరేంద్రప్రసాద్, భూమయ్య, జీవన్ ప్రధాన్, రాజన్ ప్రధాన్, రేణుకప్రధాన్, సిపిఐ నాయకులు చంద్రయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జంగయ్య, జిల్లా అధ్యక్షులు నర్సింహ్మా, మహిళా నాయకురాలు ప్రమీల, మాదవి, మహాలక్ష్మి, రాజేశ్వరి, లత, స్వరూప, గాయత్రి, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగ శామీర్‌పేట పెద్దమ్మ కాలనీ, అలియాబాద్, తూంకుంట, హకీంపేట్ గ్రామాల్లోనూ ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని నాయకులు నిర్వహించారు.



.శామీర్‌పేటలో సిపిఐ ఇంటింటికి పాదయాత్ర కార్యక్రమాన్ని చేపట్టి పాల్గొన్న సిపిఐ నాయకులు బాలమల్లేశ్, సాయిలుగౌడ్, శంకర్ పలువురు నాయకుల దృశ్యం

# రహదారి కల్వర్టు పూడ్చివేత..వరదనీటికి ఆటంకం

**-అధికారుల నిర్లక్ష్యంతో అక్రమ నిర్మాణాలు**

**-సిబ్బందిపై అవినీతి ఆరోపణలు**

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మున్సిపాలిటీ శివారెడ్డిగూడలో రహదారి కల్వర్టును పూడ్చివేసినా అధికారులు పట్టించుకోవడం లేదు. గతంలో జాతీయ రహదారుల అధికారులు ఇక ్కడ వరదనీటి ప్రవాహం కోసం రెండు వైపులా కల్వర్టులు నిర్మించారు. ఒక వైపు దుకాణ దారులు కల్వర్టును మొత్తం మట్టిపోసి పూడ్చివేసినా మున్సిపల్ టౌన్‌ప్లానింగ్, ఆర్‌అండ్‌బి అధికారులు ఏలాంటి చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. భారీవర్షాలకు యంనంపేట్ చౌరస్తా, డానో వైపు నుంచి పెద్దఎత్తున ఇక్కడ రహదారి వెంట వరదనీరు ప్రవాహం ఉంటుందని ఉన్న కల్వర్టును మూసి వేయడంతో వరదనీటికి ఆటంకం కల్గుతుందని పేర్కొన్నారు. రహదారి వెంట అక్రమంగా షెడ్లు, నిర్మాణాలు చేస్తున్నా మున్సిపల్ సిబ్బంది అలసత్వం ప్రదర్శిస్తున్నారని వార్డుఅధికారులపై పలు అవినీతి ఆరోపణలు వస్తున్నాయని స్థానికులు అంటున్నారు. పాత ఇంటి నంబర్లతో అనుమతికి మించి కట్టడాలు చేస్తున్నారని అధికారులకు ఫిర్యాదు చేస్తే ఏలాంటి చర్యలు చేపట్టడ ం లేదని ఇకనైనా విచారణ జరిపి నిర్మాణాలను ఆపివేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈవిషయమై ఘట్‌కేసర్ మున్సిపల్ కమీషనర్ వేమనరెడ్డిని వివరణ కోరగా రహదారి కల్వర్టు మూసివేతను పరిశీలించాలని సిబ్బందిని ఆదేశించినట్లు తెలిపారు. వరద వెళ్లడానికి ఉన్న కల్వర్టును పూడ్చివేసిన వ్యక్తులపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.



ఘట్‌కేసర్ శివారెడ్డిగూడలో రహదారి కల్వర్టు మూసివేసిన దృశ్యం

# నిజాయితీగా విధులు నిర్వహించాలి

**-ఉత్తమ పనితీరును కనబరిచిన సిబ్బందికి రివార్డులు**

**-సైబరాబాద్ కమిషనర్ స్టీఫేన్ రవీంద్ర సూచన**

**చేవెళ్ల, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**

నిజాయితీగా విధులు నిర్వహించాలని,ఇదేస్ఫూర్తితో నిక్కచ్చిగా పోలీసు ఉద్యోగంను సక్రమంగా నిర్వహిచాలని సైబరాబాద్ కమీషనర్ స్టీఫేన్ రవీంద్ర సూచించారు. శుక్రవారం సైబరాబాద్ కమీషనరేట్‌లోని కాన్ఫరేన్స్ హల్‌లో డిసిపి క్రైం కల్మేశ్వర్ సింగేన్వర్, ఏసిపి శివభాస్కర్‌లతో ఉత్తమ పనితీరును కనబర్చినపోలీసు సిబ్బందికి ప్రశాంస పత్రాలు, రివార్డులను అందజేశారు.ఫంక్షనల్ వర్టికల్స్ లో సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ వరుసుగా టాప్‌ప్లేస్‌లో నిలించినందుకు పాటు పడిన ఏసిపి శివభాస్కర్‌ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా సైబరాబాద్ కమీషనర్ స్టీఫేన్ రవీంద్ర మాట్లాడుతూ గత నెలలో 22 ఫంక్షన్ వర్టికల్స్ లో సైబరాబాద్ కమీషనరేట్ 17 ఫంక్షన్ వర్టికల్స్ లో టాప్‌ప్లేస్‌లో నిలించిదన్నారు.పోలీసులు ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ విధులను సక్రమంగా నిర్వహిచాలన్నారు.ప్రతి ఒక్కరు భాద్యతతోపనిచేయాలన్నారు. పోలీసులు ఒకరికి ఒకరు సహకరించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏసిపి రవీందర్, సిఐలు యాదగిరి, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు.



పోలీసు విధులన సక్రమంగా నిర్వహించాలని సూచనలిస్తున్న సైబరాబాద్ కమిషనర్ స్టీఫేన్ రవీంద్ర

# సిఎం సహాయనిధి పేదలకు వరం



సీఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న జడ్పీటీసీ

**షాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** సీఎం సహాయనిధి నిరుపేదలకు వరంలాంటిదని షాబాద జడ్పీటీసీ సభ్యుడు అవినాష్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని బోడంపహాడ్ గ్రామానికి చెందిన మల్లయ్యకు రూ. 24వేలు, భాగ్యమ్మకు రూ.30వేల రూపాలయ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలాంటిదన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమన్నారు. ఈకార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ శేఖర్‌రెడ్డి, నాయకులు నర్సింహ్మారెడ్డి, ఇనాయత్, నరేష్, రాజేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## మనువాద భావజాలాన్ని మట్టిలో కలిపి మతోన్మాదాన్ని ఎండగడదాం



మద్దూర్‌లో కరపత్రాలను పంచుతున్న సీపీఐ జిల్లా

**షాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** మనువాద భావజాలాన్ని మట్టిలో కలిపి మతోన్మాదాన్ని ఎండగడదామని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య తెలిపారు. మోదీ హటావో దేశ్‌కి బచావో ఇంటింటికి సీపీఐ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని నాగర్‌గూడ, నాగర్‌కుంట, రుద్రారం, చందన్‌వెల్లి, హైతాబాద్, మద్దూర్, చిన్నసోలిపేట్, నాందార్‌ఖాన్‌పేట్, మాచన్‌పల్లి, ముద్దెంగూడ, కొమరబండ, తిర్మలాపూర్, బొబ్బిలిగామ, రేగడిదోస్వాడ, లక్ష్మారావుగూడ తదితర గ్రామాల్లో చట్టాలను మార్చివేసి కార్మిక వర్గానికి హక్కులు లేకుండా చేసిన నరేంద్రమోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని కార్మిక వర్గానికి ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సీపీఐ చేవెళ్ల నియోజకవర్గ ఇంచార్జీ రామస్వామి, కో-కన్వీనర్ ప్రభులింగం, మండల కార్యదర్శి జంగయ్య, నాయకులు సుదీర్, సత్యనారాయణ, మకు బ్ల్, శివ, మంజుల, రుక్క య్య, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ కొత్తపల్లి గ్రామ నూతన యూత్ కమిటీ ఎన్నిక



బిఆర్ఎస్ యూత్ గ్రామ శాఖ నూతన కమిటీ ఎన్నిక దృశ్యం

**యాచారం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త** మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ భారతీయ రాష్ట్ర సమితి నూతన యూత్ కమిటీని బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు మంచికంటి ప్రశాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు నియమించినట్లు ఎంపిటిసి సుమతమ్మ లోహిత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామశాఖ నూతన యూత్ కమిటీ అధ్యక్షుడిగా సోమరాజు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా మహ్మద్ మోసిన్, ఉపాధ్యక్షులుగా పాలోజు శివ, కోశాధికారిగా నాగిళ్ల భాస్కర్, ప్రచార కార్యదర్శి సోమరాజు శివ, సంయుక్త కార్యదర్శులుగా ఎండి మొహమ్మద్, పోలే కొండలులను ఎన్నుకున్నట్లు తెలిపారు. మే 9వ తేదీన జరిగే యువ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కల్లూరి శివకుమార్, కాజు మొహమ్మద్, బెల్లంపల్లి వెంకటేష్, సంపత్, సాయి, సిహెచ్.శివ, గ్రామశాఖ అధ్యక్షులు యాదగిరి, చందర్, రఫీక్, రమేష్, ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం వెంటనే చెల్లించాలి: సర్పంచ్ కావేరి



అవుశాపూర్‌లో ఇటీవల కురిసిన వడగండ్లవానకు పంట నష్టపోయిన పొలాలను అధికారులతో పాటు సర్పంచ్ కావేరి సందర్శించి వివరాలు సేకరిస్తున్న దృశ్యం

**ఘట్‌కేసర్ రూరల్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** అకాల వర్షాలకు పంటనష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిహారం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని గ్రామ సర్పంచ్ ఏనుగు కావేరి డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ మండలం అవుశాపూర్ గ్రామంలో వరి పంట నష్టపోయిన వ్యవసాయ క్షేత్రాలను శుక్రవారం మండల వ్యవసాయాధికారి బాసీత్‌తో కలిసి గ్రామ సర్పంచ్ కావేరి పరిశీలించారు. గ్రామ పరిధిలో కురిసిన వడగండ్ల వానకు పంట నష్టపోయిన పంటపొలాలను అధికారులతో కలిసి సందర్శించి నష్టపోయిన పంటన వివరాలను నమోదు చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంట చేతికొచ్చే దశలో అకాల వర్షం కురిసి వరి పైరు దెబ్బతిందని దీంతో రైతుకు నష్టం వాటిల్లిందని అన్నారు. అధికారులు పంటనష్టపోయిన వారి వివరాలను సేకరించి తక్షణమే రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయ పొలాలను సందర్శించిన వారిలో వ్యవసాయాధికారులతో పాటు ఎఫ్ఎస్‌సీఎస్ డైరక్టర్ పోచిరెడ్డి, స్థానిక నాయకులు వై. మశ్చేందర్ రెడ్డి, సాయిలు, మధుసూదన్ రెడ్డి, మల్లిఖార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. డైరక్టర్ పోచిరెడ్డి

## పేదలకు వరం సిఎం రిలీఫ్ ఫండ్

**మేడ్చల్ ఏప్రిల్28,ప్రభాతవార్త :** నిరుపేదలకు సిఎం రిలీఫ్ ఫండ్ వరంగా మారిందని మంత్రి మల్లారెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం మేడ్చల్ మున్సిపాలిటీ 16వ వార్డుకి చెందిన అజిత్‌కు మంజూరైన రూ.2లక్షల 50 వేల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కౌన్సిలర్ ఉమా నాగరాజుతో కలిసి మంత్రి మల్లారెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సామాన్య ప్రజలకు సిఎం రిలీఫ్ ఫండ్ పథకం ఎంతో ఉపయోగకరంగా ఉందని ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు..



లబ్ధిదారుడికి చెక్కు అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి

# విఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

### -కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వసంతం

**చేవెళ్ల, ఏప్రిల్ 28, ప్రభాతవార్త** విఓఏలను సేర్పు ఉద్యోగులుగా ప్రభుత్వం గుర్తించాలని చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నాయకులు సున్నపు వసంతం డిమాండ్ చేశారు. చేవెళ్ల మండల కేంద్రంలో విఓఏలు గత నెల 17వ తేది నుండి విఓఏలు చేస్తున్న సమ్మెకు శుక్రవారం మద్దతు పలికారు.తమ సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో బిక్షాటన చేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నాయకులు సున్నపు వసంతం మాట్లాడుతూ.. ఐకెపి విఓఏలకు కనీస వేతనాలుఇవ్వకండా ప్రభుత్వం వెట్టిచాకికి చేపిస్తుందన్నారు.కనీసం వేతనం26వేయిల రూపాయలను అందించాలన్నారు.విఓఏలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. గత 18 సంవత్సరాలుగా గ్రామాలల్లో మహిళలు అభ్యున్నతికి మహిళా స్వయం సహాయక సంఘాల ఏర్పాటు చేస్తూ మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఎదగడానికివారికి అవగాహన కల్పిస్తూ, వారికి లోన్ ఇప్పించి తిగిగి సక్రమంగా లోన్స్ చెల్లించే విధంగా విఓఏలు ప్రోత్సహిస్తున్నారన్నారు. రాష్ట్రంలో గ్రామ స్దాయిలో విఓఏలు అతి తక్కువవ వేతనంతో పని చేస్తున్నారని, వారి సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెల్లిన ఫలితం లేకుండా పోయిందన్నారు. పనికి తగిన గుర్తింపు వేతనం ఇవ్వడంలేదన్నారు.ప్రభుత్వం స్పందించి విఓఏలను సేర్పు ఉద్యోగులుగా గుర్తించాలని లేకుంటే పెద్ద ఎత్తున అందోళన ఉదృతం చేస్తామన్నారు.ఉద్యోగ భద్రత కల్పించి పది లక్షల బీమా సౌకర్యాం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్, చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు వీరేందర్‌రెడ్డి, పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి పెంటయ్యగౌడ్, చేవెళ్ల ఎంపిటిసి గుండాల రాములు, న్యాలట మాజీసర్పంచ్ బాలయ్య,మండల పార్టీ ఉపాధ్యక్షుడు పాండు, నాంచేరి శంకర్ విఓఏసంఘం నాయకులు చంద్రశేఖర్, సునీత, జ్యోతి తదతరులు పాల్గోన్నారు.



చేవెళ్లలో విఓఏలు చేస్తున్న సమ్మెలకు మద్దతు పలికిన చేవెళ్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నాయకులు సున్నపు వసంతం

# ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షుడు అశోక్‌కు సన్మానలు

### -కళారంగంలో ఆటపాటలతో ప్రజల్లో చైతన్యం
### -అవార్డు గ్రహీత ఎన్.వై.అశోక్ సేవలను ప్రశంసించిన నాయకులు

**శామీర్‌పేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త** ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు, కళారత్న అవార్డు గ్రహీత ఎన్.వై.అశోక్‌ను స్వంత గ్రామం దేవరయాంజాల్‌కు చెందిన పలువురు నాయకులు పార్టీలకు అతీతంగా పాల్గొని ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. శుక్రవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్‌లో ఆ గ్రామ మాజీ ఉపసర్పంచు తిరుపతి శంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆ గ్రామానికి చెందిన ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు, కళారత్న అవార్డు గ్రహీత ఎన్.వై.అశోక్‌కు సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. దీనిలో ఆయనతో పాటు పలువురు నాయకులు రాజకీయ పార్టీలకు అతీతంగా పాల్గొని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగ పాల్గొని సన్మానించిన దేవరయాంజాల్ దేవాలయ మాజీ చైర్మన్ పెండం లక్ష్మినారాయణ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబుజగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవాల కమిటీ నుంచి దేవరయాంజాల్‌కు చెందిన ఎన్.వై.అశోక్ కళారంగంలో రాణించి ఆటపాటలలో గుర్తించబడి కళారత్న అవార్డును అందుకోవటం ప్రశంసనీయమని అన్నారు. అట్టడుగు, బడుగు,బలహీన వర్గాల వారి కోసం ఆటపాటలతో ప్రజలను చైతన్యం చేయటంలో ముందుంటూ రాణిస్తున్నందుకు ఆయన అభినందనలు తెలియజేశారు. ఎన్.వై.అశోక్ కళారత్న అవార్డు అందుకుని అందరి మన్ననలు పొందటం అభినందనీయమని, పార్టీలకు అతీతంగ ఆయనను ఘనంగ పలువురు సన్మానం చేయటం జరిగిందని వివరించారు. ఆయనకు కళారత్న అవార్డు రావటం దేవరయాంజాల్ గ్రామానికి ఆదర్శమని, ప్రశంసనీయమని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవరయాంజాల్ గ్రామ మాజీ ఉపసర్పంచు తిరుపతి శంకర్‌గౌడ్‌తో పాటు గ్రామ ఆలయ మాజీ చైర్మన్ పెండం లక్ష్మినారాయణ, తూంకుంట మున్సిపాల్టీ బిజెపి అధ్యక్షులు పట్నం నర్సింహ్మారెడ్డి, వివిధ పార్టీల నాయకులు రంగప్పగారి రాజు, గణపురం రాజు, బి.నరేందర్‌రెడ్డి, పట్నం నర్సింహ్మారెడ్డి (టీచర్), కట్ట సుధాకర్‌రెడ్డి, బంగరుగళ్ల శంకర్, ఇరగల్ల మహేందర్, తిరుపతి రామకృష్ణగౌడ్, కట్ట శశిధర్‌రెడ్డి, రాచమధు, దుర్గయ్య, గ్రామ ప్రజలు పాల్గొని సన్మానించి అభినందనలు తెలియజేశారు.



అవార్డును అందుకున్న ఎన్.వై.అశోక్‌ను సన్మానించిన గ్రామ మాజీ ఉపసర్పంచు టి.శంకర్‌గౌడ్, ఆలయ మాజీ చైర్మన్ పి.లక్ష్మినారాయణ, పలువురు నాయకులు తదితరుల దృశ్యం

# పడకేసిన గ్రామపరిపాలన వ్యవస్థ

### -సమస్యలతో ప్రజలకు ఇబ్బందులు
### -అవినీతిపరులపై చర్యలేవి : ఎంపిపి



ఎదులాబాద్‌లో ధ్వసంమైన డ్రైనేజీని పరిశీలిస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** ఎదులాబాద్‌లో అవినీతి, అక్రమాలపై అధికారులు నామమాత్రంగా విచారణ జరిపి బాధ్యులను కాపాడేప్రయత్నం చేస్తున్నారని ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి ఆరోపించారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామాన్ని శుక్రవారం ఆయన సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. పంచాయతీ కార్యాలయంలో వార్డుసభ్యులు, నాయకులతో సమావేశమై అవకతవకలు, ప్రజాసమస్యలపై చర్చించారు. పల్లె దవాఖానా తెరువకపోగా సిబ్బంది కూడా రాలేదని ఆయన నిరసన తెలిపారు. పలు కాలనీ ప్రజలకు మంచినీరు రావడం లేదని వీధిదీపాలు లేవని, పలు చోట్ల డ్రైనేజీ మరమ్మత్తులు లేక మురికి రోడ్లపైకి, దేవాలయం వైపు పారుతుందని అధికారులు, సిబ్బంది అందుబాటులో లేక పాలన పడకేసిందన్నారు. ఇళ్ల నిర్మాణ అనుమతులు, ఇంటి పన్నులకు సంబంధించి నకికీ రశీదులు ప్రజలకు ఇచ్చి కార్యదర్శి రూ.70 లక్షలను దుర్వినియోగం చేశారని వార్డుసభ్యులు, గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా డిఆర్‌డిఓ పద్మజారాణి విచారణ జరిపి రూ.26 లక్షలు అవినీతి జరిగిందని నివేదిక ఇచ్చారని పేర్కొన్నారు. ఈవ్యవహారంలో అక్రమాలకు పాల ్పడిన కార్యదర్శి ఉషపై చర్యలు తీసుకోకుండా మరో పంచాయతీకి బదిలీ చేశారని మంత్రులు ఫోన్ చేసి ఆమెను సస్పెండ్ చేయకుండా అధికారులపై ఒత్తిడి తెచ్చారని ఆరోపించారు. గ్రామంలో పదివేల జనాభా వరకు ఉంటారని ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించకుండా దోచుకోవడానికి ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటన్నారు. గత 20 సంవత్సరాల్లో ఎప్పుడు జరగని అవినీతి ఎదులాబాద్‌లో చేశారని, మేడ్చల్ జిల్లా అధికారులు లంఛాలు తీసుకుంటూ అవినీతి, అక్రమాలకు అండ గా ఉంటున్నారని ధ్వజమెత్తారు. ఎంపిపితో ఉపససర్పంచ్ ఉప్పు లింగేశ్వ రరావు, వార్డుసభ్యులు గుండ్ల అంజనేయులు, భర్తకు గణేశ్, నాయకులు చర్చించారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెబాట



సమ్మెలో పాల్గొన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

**ధారుర్ ఏప్రిల్28,ప్రభాతవార్త :** జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ పంచాయతీ కార్యదర్శులు నిరసనకు దిగారు.శుక్రవారం ధారుర్ మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ...నాలుగు సంవత్సరాలు గడిచినా జూనియర్ పంచాయతీ ఉద్యోగులను రెగ్యులర్ చేయడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యూలర్ చేస్తూ జీవోను విడుదల చేయాలని గడిచిన నాలుగు సంవత్సరాలు ప్రొబేషన్ కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలన్నారు.లేని పక్షంలో మరోసారి ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా సమ్మెబాటకు సిద్ధమవుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## జీఓ.58, 59కు దరఖాస్తుల వెల్లువ



ఘట్‌కేసర్‌లోని మీసేవా కేంద్రంలో ధరఖాస్తు చేస్తున్న ప్రజలు

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** ప్రభుత్వ భూముల్లో అక్రమంగా ఇండ్లు నిర్మించుకున్న వారు తమ ఇంటి స్థలాలను క్రమబద్దీకరణ చేసుకోవడానికి పెద్ద సంఖ్యలో ధరఖాస్తు చేసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీఓ.58, 59 ద్వారా స్థలాలను క్రమబద్దీకరించేందుకు ఈనెల 30 వరకు గడువు ఇవ్వడంతో ధరఖాస్తులు అందజేయడానికి బారులు తీరుతున్నారు. ఘట్‌కేసర్‌లోని మేసేవా కేంద్రంలో ధరఖాస్తు చేసుకునేందుకు నిత్యం ప్రజలు వస్తుండటంతో ఇక్కడ రద్దీ నెలకొంది. ఘట్‌కేసర్ మైసమ్మగుట్టకాలనీ సర్వేనంబర్ 543/2, కొండాపూర్‌లోని ఈదమ్మకాలనీ 257, అన్నోజీగూడ లక్ష్మినర్సింహ్మకాలనీ 3/1, లింగాపూర్ ఇందిరానగర్ 1107, కాచవానిసింగారం మహేశ్వరీనగర్ 66, నారపల్లి 56, పోచారం 35, ప్రతాపసింగారం 378 సర్వేనంబర్లలో గతంలో పట్టాలు పొంది ఇండ్లు నిర్మించుకున్న పేదలు, అక్రమంగా ఇళ్లు నిర్మించున్న వారు జూలై 2020 కంటే ముందుగా ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్నట్లు సరైన ఆధారాలతో ధరఖాస్తు చేసుకుంటే జిఓ.58 ద్వారా ఉచితంగా, 120 గజాల కంటే అధికంగా ఉంటే జిఓ.59 లకింద మార్కెట్ విలువ ప్రకారం ప్రభుత్వం నిర్దేశించిన ఫీజు చెల్లిస్తే విచారణ జరిపి స్థలాలు క్రమబద్దీకరణ చేస్తామని రెవెన్యూ అధికారులు తెలిపారు. ఇక ఒక్క రోజే అవకాశం ఉండటంతో ధరఖాస్తుదారులు ఉరుకులు పెడుతూ ఫారాలు అందజేయడానికి మీసేవాలో ఎగబడుతున్నారు.

## పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు సిపిఐ మద్దతు

**బెజ్జంకి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని ఎంపిడిఓ కార్యాలయం ఎదుట అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మెకు శుక్రవారం సీపీఐ నాయకులు సంఘీభావం ప్రకటించారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ శిక్షణ కాలంతో విధుల్లో చేరిన పంచాయతీ కార్యదర్శులను వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారే తప్ప వారిని పర్మినెంట్ ఉద్యోగులగా గుర్తించడం లేదన్నారు. పంచాయతీ కార్యదర్శులను వెంటనే పర్మినెంట్ చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు ధర్మారెడ్డి, బోనగిరి శ్రావణ్, మహేష్, క్రిష్ణ పాల్గొన్నారు.

## మోతే-కాసులబాద్ బస్సును పునరుద్దరించాలి

**మిరుదొడ్డి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** మోతే-కాసులాబాద్ వయా మిరు దొడ్డి మీదుగా సిద్దిపేటకు వెళ్లే బస్సు రద్దు చేయడంతో విద్యార్థులు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సర్పంచ్ కాలేరు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మోతే-కాసులాబాద్ వయా సిద్దిపేట మీదుగా రద్దు చేసిన బస్సు ను పునరుద్దరించాలని కోరుతూ జిల్లా కేంద్రంలో ఆర్టీసి డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. బస్సు సౌకర్యం లేక ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొందని ప్రధానంగా విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు.ఈ విషయమై డిఎం స్పందిస్తూ సోమవారం నుంచి తిరిగి బస్సును పునరుద్దరణ చేస్తామని హామీ ఇచ్చినట్లు అయన తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

**హుస్నాబాద్/అక్కన్నపేట,ఏప్రిల్ 28,ప్రభాతవార్త :** జూనియర్ పంచా యతీ కార్యదర్శుల శిక్షణాకాలం ముగిసిందని సత్వరమే తమను రెగ్యులర్‌గా ప్రకటిస్తూ ప్రభుత్వం జివో జారీచేయాని డిమాండ్ చేస్తూ హుస్నాబాద్, అక్కన ్నపేట మండలాల పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆందోళనను చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షణా కాలం ఏప్రిల్ 12నాటికి నాలుగు సంవత్సరాలు పూర్తయిందని చెబుతూ రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల పిలుపుమేరకు సమ్మెలో పాల్గొంటున్నట్లు మండలాల కార్యదర్శులు పేర్కొన్నారు.

## బిజెపిలో చేరిన కాంగ్రెస్ నాయకులు

**హుస్నాబాద్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** అక్కన్నపేట మండలం గొల్ల కుంట కాంగ్రెస్ పార్టీ గ్రామ మాజీ అధ్యక్షుడు పోతరబోయిన రాజుతోపాటు కొంత మంది యువత శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని బిజెపి నాయ కులు హౌజ్ ఫెడ్ మాజీ చైర్మెన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి నివాసంలో బిజెపిలో చేరారు. యువతకు శ్రీరామ్ చక్రవర్తి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో అసెంబ్లీ కోకన్వీనర్ జనగామ వేణుగోపాల్ రావు, పార్టీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి వీరాచారి పాల్గొన్నారు.

## బలమైన వృద్ధిని నమోదు చేయడమే లక్ష్యం

**శామీర్ పేట ఏప్రిల్28,ప్రభాతవార్త :** చిన్న,మధ్యతరహా వ్యాపారాలు (ఎస్ఎంబిలు)వాట్సాప్ ద్వారా తమ అమ్మకాలను పెంచుకోవడానికి సహాయపడే కాన్వర్సేషనల్ కామర్స్ ప్లాట్‌ఫాం గల్లాబాక్స్ మార్కెట్లలో విస్తరిస్తున్నట్లు ప్రకటించింది.మార్చి 2023 నాటికి పెయిడ్ కస్టమర్ల సంఖ్య రెట్టింపు కావడంతో కంపెనీ కొద్ది నెలల్లోనే గణనీయమైన విజయాన్ని సాధించింది.ట్రావెల్, ఎడ్యుకేషన్,హెల్త్‌కేర్,ప్రొడక్ట్ కామర్స్ రియల్ ఎస్టేట్ వంటి వివిధ రంగాల్లో 1000కు పైగా సంస్థలు గల్లా బాక్స్‌ను ఉపయోగిస్తున్నారని పలువురు ప్రతినిధులు వెల్లడించారు.

# ఆడపిల్లలపై వివక్ష చూపరాదు

### -ఎంపిపి జయమ్మ శ్రీనివాస్



**శంషాబాద్ ఏప్రిల్28,ప్రభాతవార్త :** ఆడపిల్లల పట్ల వివక్షత చూపకుండా మగవారితో సమానంగా స్వేచ్ఛ కల్పించాలని శంషాబాద్ ఎంపిపి జయమ్మ శ్రీనివాస్ సూచించారు.శుక్రవారం శంషాబాద్ మండలంలోని పెద్దతుప్పర గ్రామంలో జరిగిన భేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ...ఆడపిల్లలపై పుట్టినప్పటి నుండి వివక్ష చూపడం వల్లనే వారు అన్ని రంగాల్లో రాణించలేకపోతున్నారని ఆమె అన్నారు.ఆడ మగ అనే లింగ భేదం చెప్పకుండా చిన్నప్పటి నుండి ఇద్దరిని సమానంగా చూస్తేనే భవిష్యత్తులో ఆడపిల్లలో ధైర్యం పెరుగుతుందని ఆమె పేర్కొన్నారు.స్థానిక సర్పంచ్ మండల బిజెపి అధ్యక్షుడు చిటికెల వెంకటయ్య మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాలలో ఆడపిల్ల పుట్టినప్పటి నుండి చిన్నచూపు చూస్తుండడాన్ని అరికట్టడం కోసమే కేంద్ర ప్రభుత్వం బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు.భారత ప్రధాని నరేంద్రమోడీ మహిళల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వారి హక్కులను రక్షించడం కోసం చిన్నారి బాలబాలికలకు పూర్తిస్థాయిలో స్వేచ్ఛ స్వతంత్రాలను కల్పించడం కోసం ఎంతో కృషి చేస్తున్నారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సిడిపి షబానా సూపర్‌వైజర్ పంచాయతీ సభ్యులు,అంగన్‌వాడీ టీచర్లు,ఆశవర్కర్లు,చిన్నారి బాలబాలికల తల్లిదండ్రులు,పాల్గొన్నారు.

## రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలి

### -సిసి రోడ్డు పనులను పరిశీలించిన సుష్మామహేందర్ రెడ్డి



సిసి రోడ్డు పనులను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ సుష్మామహేందర్ రెడ్డి

**శంషాబాద్ ఏప్రిల్28,ప్రభాతవార్త :** కోట్లాది రూపాయలు వ్యయంతో ప్రభుత్వం నిర్మిస్తున్న సిసి రోడ్ల నిర్వహణలో నాణ్యత లోపం లేకుండా జాగ్రత్త వహించాలని శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ సూచించారు. మధురానగర్ రాళ్లగూడ వార్డులలో దాదాపు రెండు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను వారు శుక్రవారం పరిశీలించారు.రోడ్డుకు అటు ఇటు డ్రైనేజీ పైపులు మంచినీటి పైప్‌లైన్ల నిర్మాణం చేసుకునేవారు ఇప్పుడే కొత్త పైపులు వేసుకోవాలని సిసి రోడునడ వేసిన తర్వాత మళ్లీ దాన్ని తవ్వితే పగలగొడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడరాదని స్థానికులు కూడా తమ వంతు బాధ్యతగా నాణ్యతను పరిశీలించారు.నాసిరకం నిర్మాణం ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సుస్మామహేందర్ రెడ్డి ,గోపాల్ యాదవ్ సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్లు,కౌన్సిలర్లు స్రవంతి శ్రీకాంత్ రెడ్డి,భాగ్యలక్ష్మి ,శ్రీకాంత్ యాదవ్,కో ఆప్షన్ నెంబర్ చేవెళ్ల కవితా ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనిధి కళాశాల యాజమాన్యంపై పోలీసులకు ఫిర్యాదు

### -అధిక ఫీజు వసూలుపై ఎన్ఎస్‌యుఐ నిరసన



ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్, జిల్లా అధ్యక్షులు రాహుల్‌యాదవ్

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** పోచారం మున్సిపాలిటీ యంనంపేట్‌లోని శ్రీనిధి కళాశాల యూనివర్సిటీ పేరుతో మోసం చేస్తూ అక్రమంగా అధిక ఫీజు వసూళ్లకు పాల్పడుతున్నారని ఎన్ఎస్‌యుఐ నాయకులు శుక్రవారం సాయంత్రం ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు ఎన్ఎస్‌యుఐ నాయకులు శ్రీనిధి కళాశాలలో విద్యార్థులతో కలిసి నిరసన తెలిపారు. ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ చేరుకొని ఆందోళనలో పాల్గొని మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం అండదండలతో కళాశాల యాజమాన్యం వర్సిటీ పేరుతో దందా నడిపిస్తుందని, విద్యార్థుల నుంచి ఇష్టానుసారంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. యూనివర్సిటీ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ అక్రమంగా లక్షల రుపాయల ఫీజుల వసూళ్లకు పాల్పడుతున్నారని విచారణ జరిపి విద్యార్థులకు న్యాయం చేయాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రాహుల్‌యాదవ్, జాతీయ కోర్డినేటర్ అజయ్‌కుమార్, రాష్ట్ర కార్యదర్శులు నాగేంద్ర, వివేక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వినయ్, ఘట్‌కేసర్ మండల అధ్యక్షులు నానావత్ శివాజీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎన్ఎన్ఆర్‌జిఐలో జాతీయస్థాయి హ్యాకథాన్

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ సమీపంలోని నల్ల నర్సింహ్మారెడ్డి సమీకృత కళాశాలలో శనివారం జాతీయస్థాయి హ్యాకథాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు డైరక్టర్ సీవీ.క్రిష్ణారెడ్డి తెలిపారు. ఐఐఏసీ, ఐఏసీల సౌజన్యంతో నిర్వహిస్తున్న హ్యాకథాన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్ఫోసిస్ అసోసియేట్ వైస్‌ప్రెసిడెంట్ జగదాంబ, గౌరవ అతిథిలుగా ఆర్ఆర్ఎస్ సొల్యూషన్ జనరల్ మేనేజర్ టి.ధీరజ్‌రెడ్డి, ఇఎఐ ఎస్‌బి డైరక్టర్ విజయ్‌కుమార్‌లు హాజరువుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలోని పలు ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు పాల్గొంటారని కన్వీన ర్-డీన్ జి.జనార్దననాజు తెలిపారు. ఈజాతీయస్థాయి హ్యాకథాన్‌కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగ ం చేసుకోవాలని కళాశాల వైస్‌చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి సూచించారు.

## లారీని ఢీకొని వ్యక్తి మృతి

**కొడంగల్,ఏప్రిల్ 28,ప్రభాతవార్త:** ఆగిఉన్న లారీని ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ప్యాలమద్ది గేటు సమీపంలో చోటుచేసుకుంది.పూర్తి వివరాల్లోకి వెళితే కొడంగల్ ఎస్ఐ రవి గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం పెద్దముల్ మండలం కందనెల్లి గ్రామానికి చెందిన పట్లోళ్ల పరుశురాంరెడ్డి (27).గురువారం రాత్రి సమయంలో ద్విచక్ర వాహనం ( పల్సర్ బైక్ ) పై ఇందునూర్ నుండి కొడంగల్ వైపు వస్తుండగా ప్యాలమద్ది గేటు సమీపంలో గల శ్రీ లక్ష్మి కనకదుర్గా దాబా ముందు ఎన్‌హెచ్ 163 రోడ్డుపై ఆగిఉన్న లారీని గుద్దుకొని అక్కడికక్కడే మృతి చెందాడు.మృతదేహన్ని తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించామన్నారు.మృతుడి తండ్రి పి.మొహన్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ తెలిపారు.

# గుంతల రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు

**-10 ట్రాక్టర్ల మొరంతో రోడ్డుపై గుంతలు పూడ్చిన వైనం**
**-పోలీసుల సామాజిక సేవకు సెల్యూట్ చేస్తున్న ప్రజలు**

**యాలాల ఏప్రిల్ 28,ప్రభాతవార్త :**
ప్రమాదకరంగా మారిన తాండూరు-కోడంగల్ జాతీయ రహదారికి శుక్రవారం యాలాల ఎస్ఐ.అరవింద్ నేతృత్వంలోమర్మత్తులు చేపట్టారు.తాండూరు సమీపం లోని రాసులపురం నుంచి లక్ష్మీనారాయణపూర్ వరకు రహదారి గుంతలమయంగా మారింది.నిత్యం ఈ రోడ్డులోవాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు.ఇటీవలే బషీరాబాద్ మండలం నవల్గా గ్రామానికి చెందిన ఓ ప్రయివేటు టీచర్ కాగ్నా నది బ్రిడ్జీ సమీపంలో ఏర్పడ్డ గుంతల రోడ్డులో బైక్‌పై నుంచి కిందపడి ప్రాణాలు కోల్పో యాడు.అదేవిధంగా ఈ గుంతలు,గోతులు పడ్డ రోడ్డులో నిత్యం ఏదో ఒక చోట వాహనదారులుఅదుపుతప్పి కిందపడి ప్రమాదాలకు గురవుతున్నారు.ప్రమాదాల బారిన పడ్డ కొంతమంది ప్రాణాలు గాలిలో కలుస్తుండగా,మరికొంతమంది వాహన దారులు అంగవైకల్యం ఏర్పడి కుటుంబానికి భారంగా మారుతున్నారు.ఈ క్రమంలో యాలాల ఎస్ఐ.అరవింద్ ఈ రోడ్డులో ఏర్పడ్డ గుంతలను పూడ్చేందుకు శ్రీకారం చుట్టారు.సుమారు 10 ట్రాక్టర్ల మొరంను తరలించి శ్రీనివాస రైస్‌మిల్ నుంచి లక్ష్మీనారాయణపూర్ వరకు అక్కడక్కడా రోడ్డుపై ప్రమాదకరంగా మారినగుంతలను మొరం వేయించి తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టారు.ప్రమాదాల నివారణకు మొరం వేయించి తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టిన ఎస్ఐ అరవింద్ కు ప్రజల నుంచి ప్రశంసలు వస్తున్నాయి.సామాజిక సేవలో పోలీసులు చూపిస్తున్న చొరవకు ప్రజలు సెల్యూట్ చేస్తున్నారు.ఇదిలా ఉండగా ఆర్అండ్‌బి రోడ్లపైగుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారిని సంబంధిత అధికారులు నిద్రావస్థలో ఉండడం విమర్శలకు దారితీ స్తోంది.బిటి రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటించక పోవడం వల్లే వేసిన కొన్ని నెలల కే రోడ్లు గుంతలు పడి ప్రమాదకరంగా మారుతున్నాయి.రోడ్లపై దిక్సూచీ బోర్డులు ఏర్పాటు చేయడంలో కూడా ఆర్అండ్‌బి అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపి స్తోంది.ఆర్అండ్‌బి అధికారులు పర్యవేక్షణ లోపం,ఆమ్యామ్యాలు వెరసి బిటి రోడ్ల నాసిరకంగా వేస్తున్నారని వాహనదారులు,ప్రజలు ఆరోపిస్తున్నారు.రోడ్లపై తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి ప్రమాదాల నివారణకు పోలీసులు ముందుకు వస్తున్నా సంబంధిత శాఖ అధికారులుచేష్టలుడగడం పట్ల ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఇప్ప టికైనా ఆర్అండ్‌బి అధికారులు స్పందించి గుంతలమయంగా మారిన రోడ్లను మం మ్మత్తులు చేపట్టేవిధంగాచర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



రహదారిపై ఏర్పడ్డ గుంతలను మొరం వేసి మరమ్మత్తులు చేపడుతున్న పోలీసులు

## గ్రంథాలయాల్లో సదుపాయాలు కల్పించిన కలెక్టర్

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
ఈనెల 21న వికారాబాద్ జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి జిల్లా గ్రంథాలయంను ఆకస్మికంగా సందర్శించినప్పుడు పోటీ పరీక్షల కు సన్నద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ,యువకులతో ముఖా ముఖిగా కలెక్టర్ మాట్లాడారు..ఈ క్రమంలో నిరుద్యోగ యువతి మౌలిక సదుపాయాలతో పాటు కుర్చీలు,ప్యాడ్లు,ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు గల పాఠ్యపుస్తకాలు ఇంటర్నెట్ సౌకర్యంతో వైఫై సదుపాయాన్ని కల్పించాలని కోరారు.నిరుద్యో గ యువత కోరిక మేరకు జిల్లా గ్రంథాలయంలో ఇంటర్నేట్‌తో కూడిన వైఫై సౌకర్యం,కుర్చీలు ,ప్యాడ్లు,పాఠ్యపుస్తకాలను సమ కూరుస్తు జిల్లా కలెక్టర్ అందుబాటులోకి తీసుకొని రావడం జరిగింది.నిరుద్యోగ యువత కోరిక మేరకు సదుపాయాలు కల్పించిన జిల్లా కలెక్టర్‌కు గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువత కృతజ్ఞతలు తెలిపారు.

## పౌల్ట్రీఫామ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



మోత్కువల్లి గ్రామంలో దళితబంధు కింద మంజూరైన పౌల్ట్రీఫామ్‌ను ప్రారంభిస్తున్న వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

**కోట్‌పల్లి, ఏప్రిల్ 27, ప్రభాతవార్త :**
అణగారిన వర్గాల అభివృద్ధికి సంపూర్ణమైన ఆర్థిక చేయుతను తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందని వికారాబాద్ ఎమ్మెల్యే మెతు కు ఆనంద్ అన్నారు. శుక్రవారం నాడు కోట్‌పల్లి మండల పరిధి లోని మోత్కుపల్లి గ్రామంలో గ్రామానికి చెందిన మల్ల నర్సి ము లు కు దళితబంధు పథకంలో కింద మంజూరైన పౌల్ట్రీఫామ్‌ను ప్రారంభించారు. ఈసందర్బంగా అయన మాట్లాడుతూ. తెలం గాణ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని పేదల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. దళితుల కోసం దళితబంధు పథకం ఎంతో మందికి మేలు చేకుర్చింద న్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత మన ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని వారు పేర్కొన్నారు, ఈకార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఉమాదేవి,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు వెంక టేష్‌యాదవ్,ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, జిన్నారం ఎంపీటీసీ బంద య్య, కంకణాలపల్లి మాజీ సర్పంచు సురేందర్, మండల వ్యవ సాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ దశరథ్‌గౌడ్,మండల బిఆర్ ఎస్ నాయకులు సత్యం,బాలేష్,లక్ష్మణ్, మోత్కుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు అశోక్, ఎస్,బందయ్య,క్రిష్ణారెడ్డి, పాల్గొన్నారు,

## మైల్వార్ వాసికి నంది బహుమతి

**- పురోహిత రత్న బిరుదు**



అవార్డు అందుకుంటున్నా పూజరి శాంతు.

**బషీరాబాద్,ఏప్రిల్ 28,ప్రభాతవార్త:**
వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మైల్వార్ గ్రామానికి చెందిన శాంతు కుమార్ శాస్త్రి నంది బహుమతి అందుకున్నా రు.ఈ నెల 26న హైదరాబాద్ లోని తెలంగాణ సారస్వత్ పరిషత్‌లో ఏర్పాటు చేసిన శ్రీ త్రినయన సాంస్కృతిక కళానిల యం వారి ఆధ్వర్యంలో మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణు గోపాల చారి,తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా చేతుల మీద ఈ బహుమతి అందుకోవటం జరిగిందన్నారు.ఈ సందర్బంగా పూజరి శాంతు మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు కంకణ బద్ధులై సం స్కృతి సంప్రదాయ పరిరక్షణకు సదా కృషి చేస్తున్న వేద పండి తులకు,సేవాసంఘం నాయకులకు,ఉపాధ్యాయులకు నంది, నటరాజ్,శంకర,జాతీయ పురస్కారాలు అందాయన్నారు. ధ ర్మాన్ని పరిరక్షిస్తున్నందుకు గాను శ్రీ ఏకాంబరి రామలింగేశ్వర ఆలయంలో అర్చక సేవాలు అందిస్తున్నందకు తనకు నంది బహుమతి అందుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పాటిల్, తెలంగాణ టూరిస్ట్ అభివృద్ధిశాఖ చైర్మన్ ఉన్నారు.

## ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోండి

**-తహసీల్దార్ అశోక్ కుమార్**

**చౌడాపూర్ ఏప్రిల్28,ప్రభాతవార్త :**
పట్టాభూమిలో కాకుండా ప్రభుత్వ భూమిలో ,గ్రామపంచాయతీ అనుమతి పొందిన జూన్ 2-2020 సంవత్సరానికి ముందు 125 గజాల లోపల ఇంటి నిర్మాణం చేసుకున్న వారికి ప్రభు త్వం ఇంటి స్థలాన్ని క్రమబద్ధీకరించేందుకు ఈ నెల 30 వరకు మీసేవ ద్వారా దరఖాస్తులు చేసుకునేందుకు ప్రభుత్వం అవకా శం కల్పించిందని చౌడాపూర్ మండల తహసీల్దార్ అశోక్ కుమా ర్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జివో 50,59 ప్రకారం ...ప్రభుత్వ భూములు కబ్జాలో ఉన్న వారందరికీ చివరిసారిగా అవకాశం కల్పిస్తుందని ,125 చదరపు గజాల్లో ఉన్నవారికి ఉచి తంగా క్రమబద్ధీకరణ ఆపై 125 చదరపు గజాల కంటే ఎక్కువ ఉన్నవారు తగిన రుసుము చెల్లించి ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ చేయడం జరుగుతుందని మండల ప్రజలు అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని తహసీల్దార్ అశోక్ కుమార్ తెలిపారు.

## కంటి వెలుగు ప్రారంభం

**చౌడాపూర్ ఏప్రిల్28,ప్రభాతవార్త :**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమా న్ని శుక్రవారం చౌడపూర్ మండల కేంద్రం,గ్రామపంచాయతీలో సర్పంచ్ కొత్త రంగారెడ్డి ప్రారంభించారు.గ్రామ ప్రజలు కంటి వెలుగు సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని సర్పంచ్ తెలిపా రు.కార్యక్రమంలో జడ్పిటిసి రాందాస్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగ రాజ్,ఉప సర్పంచ్ శివకుమార్,పంచాయతీ కార్యదర్శి రాజి రెడ్డి, పాల నర్సి ములు,వార్డు సభ్యులు అశోక్,పాల యాదయ్య, వెంకటే ష్,డాక్టర్ మహేశ్వరి,అమిద్,జ్యోతి ఆశావర్కర్లు పాల్గొన్నారు.



# జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి



పెద్దేముల్‌లో నిరవధిక సమ్మె చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

**పెద్దేముల్, ఏప్రిల్ 28,ప్రభాతవార్త:** జూనియర్ పంచాయతీ కార్యదర్శును వెంటనే రెగ్యులరైజ్ చెయ్యాలని జూ.పం.కార్యదర్శులు రాజు, శ్రావన్, చంద్రశేఖర్, ఆనంద్, జమాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జెపిఎస్‌ల సర్వీసు కాలం ఏప్రిల్ 11,2023తో నాలుగు సంవత్సరాలు పూర్తి అయినందున అట్టి కాలా న్ని సర్వీసుగా పరిగణిస్తు వెంటనె రెగ్యులర్ చెయాలని అన్నారు. జేపిఎస్‌లతో పాటు సిపిఎస్‌లను కూడా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. మహిళా కార్యద ర్శుల ప్రసూతి సెలవుల కాలాన్ని 4 నెలల నుంచి 6 నెలల వరకు పొడిగించాలని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ సంక్షేమ పథకాలను గ్రామస్థాయి లో విజయవంతం చేయడంలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర కీలకమని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జేపిఎస్‌లు గోపాల్, మహేష్, హేమలత, యశ్వంత్, నరేష్, రమేష్, క్రిష్ణ, నర్సింహరెడ్డి, స్నేహలత, వాణి, అర్చన,సంధ్య, అరుణ, ఇంద్రజ, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



సమ్మెలో పాల్గొన్న జూనియర్ పంచాయితీ కార్యదర్శులు

**కోడంగల్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** జూనియర్ పంచాయితీ కార్యదర్శులను ప్రభు త్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని పంయితీ కార్యదర్శులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం కోడంగల్ మండలంలోని పంచాయితీ కార్యదర్శులు తమ సమ స్యలపై నిరవధిక సమ్మెకు దిగారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.. కార్య దర్శులను రెగ్యూలరైజ్ చేయాలని అన్ని మండలాల జూనియర్ పంచాయితీ కార్య దర్శులు శాంతియుతంగా నిరవధిక సమ్మెకు పూనుకోవడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే జూనియర్ పంచాయితీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిదంగా ఓపిఎస్‌లను కూడ జెపిఎస్‌లుగా మారుస్తూ క్రమబ ద్దీకరించాలని, విధి నిర్వాహణలో మరణించిన జెపిఎస్ కుటుంబాలకు ఆర్ధిక సహా యం అందించి వారి కుటుంబాలకు కారుణ్యనియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో క్రిష్ణయ్య, మల్లప్ప, విజయభాస్కర్‌రెడ్డి, వరుణ్‌కుమార్, వసింఅక్రం, చైతన్య, క్రిష్ణవేణి, అంజలి, సుబాన్, శ్రీలత, అరుణ, రమేష్ రాథోడ్, లావణ్య, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడు పౌరహక్కులపై అవగాహన కల్గి ఉండాలి : జిల్లా ఎస్పీ కోటిరెడ్డి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
ప్రతి పౌరుడు పౌరహక్కులపైన అవగాహన కల్గి ఉండాలని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి సూచించారు. శుక్రవా రం వికారాబాద్ జిల్లాలోని పోలీస్ అధికారులు అంద రూ శనివారం పౌరహక్కుల దినంగా జరుపుకోవాలని తమ తమ పోలీస్ స్టేషన్‌ల పరిధిలోని రెవెన్యూ మరి యు ఇతర శాఖల అధికారులతో సమన్వయంతో పని చేస్తూ ప్రజలలో పౌరహక్కుల గురించి అవగాహన కల్పించాలని ప్రజలకు తమ యొక్క ప్రాథమిక హక్కు లపైనా అవగాహన కల్పించాలని సూచించారు.ఈ నెలలో చివరి రోజు ఆదివారం వస్తుంది కావున శనివా రం పౌరహక్కుల దినం జరపబడుతుందని పేర్కొన్నారు.

**పౌరహక్కుల దినోత్సవాన్ని జరపబడే గ్రామాల వివరాలు**

వికారాబాద్ జిల్లాలోని ఆయా మండల పరిధిలోని వికారాబాద్ మండలంలో పీలారం గ్రామంలో, మోమిన్‌పేట్‌లోని కేశరం,మర్పిల్లి మండలంలోని కోట్ మర్పిల్లి,బంట్వారం మండలంలోని తోర్మామిడి ,పెద్దే ముల్ మండలంలోని గోపాల్‌పూర్,తాండూరు మండ లంలోని జిన్గుర్తి గ్రామంలో,బషీరాబాద్ మండలంలోని మైల్వార్,యాలాల్ మండలంలోని గోరేపల్లి ,ధరూర్ మండలంలో రాజాపూర్,నవాబ్ పేట్ మండలంలో కద్చెర్ల,పూడూర్ మండలంలో కొత్తపల్లి,పరిగి మం డలంలో ఖుద్వాన్ పూర్,దోమ మండలంలో దోమ గ్రా మంలో,కుల్కచర్ల మండలంలో బండయెల్కచెర్ల ,కో ట్‌పల్లి మండలంలో కొత్తపల్లి ,బోంరాస్ పేట్ మండ లంలో ఎరువుమల్ల ,దౌల్తాబాద్ మండలంలో గుండే పల్లి,కొడంగల్ మండలంలో నగరం ,చౌడాపూర్ మండలంలో లింగంపల్లి గ్రామాలల్లో పౌర హక్కుల దినం జరపడుతుందని కావున పోలీస్ అధికారులు అందరూ తమ తమ పోలీస్ స్టేషన్ పరిధిలలో పౌర హక్కుల దినోత్సవాన్నినన జరిపి ప్రజలలో అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు.

## ఇద్దరు ఎంపిటిసిలు మద్దతిస్తే సిఎం దృష్టికి తీసుకెళ్తా

**-ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి**



ఎమ్మెల్యేను కలిసిన మండల సాధన సమితి అధ్యక్ష, కార్యదర్శులు

**పెద్దేముల్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:**
తట్టెపల్లి పరిధిలో ఉన్న మూడు యంపిటిసి స్థానాలకు, పిఎసిఎస్ పరిధిలో ఉన్న మరో ఇద్దరు యంపిటిసిలు మద్దతిస్తే సిఎం కేసిఆర్ దృష్టికి తీసుకెళ్ళి తట్టెపల్లిని మండల కేంద్రంగా చేసేందుకు తనవంతు కృషిచేస్తానని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి హమీ ఇచ్చారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తట్టెపల్లి మండల సాధన సమితి సభ్యులు తట్టెపల్లి మండల అంశంపై ఎమ్మెల్యేతో చర్చించగా ఆయన పై విధంగా స్పందించారు. ఈ సందర్బంగా రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ ఒక వేళ పిఎసిఎస్ పరిధిలో ఉన్న యంపిటిసిలు మద్దతివ్వకుంటే ప్రస్తుతం తట్టెపల్లి పరిధిలో ఉన్న మూడు యంపిటిసి స్థానాలను రాబోయే మండల ఎన్నికలలో 6 యంపి టిసి స్థానాలుగా విభజన చేసి తట్టెపల్లిని మండల కేంద్రంగా చేస్తామని హమి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సాధన సమితి అధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, ఉపాధ్యాక్షులు గోపాల్, ప్రధానకార్యదర్శి చిట్లపల్లి అంజయ్య, కార్యదర్శి శంకర్ రాథోడ్, మండల యంపిటీసీల ఫోరం అధ్యక్షులు ధన్‌సింగ్, సర్పంచ్‌లు భరత్, జైరాంనాయక్, మాజీ వైస్ యంపిపి లక్ష్మన్, మార్కెట్ కమిటి డైరెక్టర్ అంజప్ప, వార్డు మెంబర్లు మైబూబ్, వడ్డె హన్మంతు,బిఆర్ఎస్ గ్రామకమిటి అధ్యక్షుడు ఖదీర్, మండల యూత్ ప్రెసిడెంట్ రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మన్‌కి బాత్ కార్యక్రమాన్ని పండగలా చేద్దాం

**-బిజెపి అసెంబ్లీ కన్వీనర్ రజనికాంత్**

**తాండూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన మన్‌కి బాత్ కార్యక్రమాన్ని పండగలా చేద్దామని బిజేపీ తాండూరు నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ రజనికాంత్ తెలిపారు. శుక్రవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. భారతీయ జన తా పార్టీ పార్టీ కేంద్ర, రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు ఈ నెల 30న ఆదివారం ప్రధాని మోడీ చేపట్టిన మన్‌కి బాత్ 100వ ఎపిసోడ్‌ను తాండూరులో 100 బూత్‌లలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున చేపట్టి విజయవంతం చేయాలని కోరారు. ప్రజలం దరూ కూడ ఈ మన్‌కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించాలని, సోషల్ మీడియా ద్వార ఫో టోలను షేర్ చేసి అభిమానం చాటుకోవాలని తెలిపారు.

## కార్యకర్తకు ఆర్థిక సహాయం అందించిన తిరుపతిరెడ్డి

**కోడంగల్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** కోడంగల్ మండలంలోని దౌల్తాబాద్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు ఆ పార్టీ నాయకులు ఆర్థిక సహాయం అందజేశారు. దౌల్తాబాద్‌కు చెందిన నాగప్ప ఇటీవల ద్విచక్ర వాహన ప్రమాదంలో కాలువిరినందుకు వైద్య కర్చుల నిమిత్తం పార్టీ నాయకులు తిరుపతిరెడ్డి రూ.30వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న నాయకులు.

## తట్టెపల్లిని మండల కేంద్రంగా చేయడంలో చిన్నచూపు చూడడం తగదు

**-మండల సాధన సమితి సభ్యులు**

**పెద్దేముల్, ఏప్రిల్ 28, ప్రభాతవార్త:** తట్టెపల్లిని మండల కేంద్రంగా చేయ డంలో ప్రభుత్వం చిన్నచూపు చూడడం తగదని మండల సాధన సమితి సభ్యులు మాజీ డైరెక్టర్ ప్రభుకుమార్, యేసప్ప, జహీర్, మున్వర్ ఆందోళ న వ్యక్తంచేశారు. పెద్దేముల్ మండలం తట్టెపల్లి చౌరాస్తాలో మండల సాధన సమితి సభ్యులు చేపడుతున్న రిలే నిరహర దీక్ష శుక్రవారంతో 22వ రోజుకు చేరుకుంది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్య, వైద్యంకు దూరంగా ఉండటమే కాకుండా తట్టెపల్లి ప్రాంతం అభివృద్ధి నోచుకోవడంలేదని అన్నా రు. తట్టెపల్లిని మండల కేంద్రంగా చేసేందుకు కృషిచేసే నాయకుల వెన్నంటే తాము ఉంటామని,రాబోయే ఎన్నికలలో పార్టీలకతీతంగా వారినే గెలిపిస్తా మని అన్నారు. తట్టెపల్లిని మండల కేంద్రంగా చేసేందుకు 11 గ్రామ పంచా యతీలు తీర్మాణాలు చేసిన ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమని అన్నారు. తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రకటించేవరకు తాము దీక్ష విరమించే ప్రసక్తేలేదని తేల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో బొంబాయి ఇస్మా యిల్, బాబు పటేల్, యూసుఫ్‌మియ్యా, జైపాల్, పండరి, బిఆర్ఎస్ నాయకులు బక్కప్ప, ఖయ్యుం, నజీర్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

**బషీరాబాద్,ఏప్రిల్ 28,ప్రభాతవార్త:** బషీరాబాద్ మండలం ఎక్మాయి గ్రా మంలోని ప్రభుత్వ పాఠశాలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా డాక్టర్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఉచిత కంటి వెలుగు కార్యక్రమంలో వైద్య పరీక్షలు చేయించు కోవాలన్నారు. ఈ నెల 28 నుండి వచ్చే నెల 12 తేది వరకు కంటి పరీక్ష లు చేయనున్నట్లు డాక్టర్‌లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారా యణ,కంటి వైద్యులు హరీశ్వర్ రెడ్డి,కార్తీక్,సురేష్ కుమార్,ఎఎన్ఎం లు, ఆశవర్కర్లు తదితరులు ఉన్నారు.

## నల్లవెల్లిలో వడ్డెర సంఘ భవనానికి నిధులు మంజూరు



నిధుల మంజూరు ప్రొసీడింగ్ కాపీని మంజూరు చేస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**యాచారం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త**
మండల పరిధిలోని నల్లవెల్లి గ్రామంలో నిర్మించతలపెట్టిన వడ్డెర సంఘ భవన నిర్మాణానికి రూ. 10 లక్షల నిధుల ప్రొసీడింగ్ కాపీని శుక్రవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మంజూరు చేశారు. ఈ సంద ర్బంగా ప్రొసీడింగ్ కాపీని గ్రామానికి చెందిన సంఘ నాయకులకు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో వడ్డెర సం ఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని ఇచ్చిన హామీని నిలబె ట్టుకున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాల కు సముచిత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కర్నాటి రమేష్‌గౌడ్, ఒరుగంటి యాదయ్యాగౌడ్, గండికోట యాదయ్య, పాలకుర్ల లక్ష్మీపతిగౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు కాసాని రవి గౌడ్, జంగయ్య, వెంకటేష్, పాండు, శ్రీను, జంగయ్య, సుధాకర్, నర్సింహ, మహేష్, సురేష్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వాలి

**-చేవెళ్ల మాజీ ఎంపి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి**



చన్‌వల్లిలో వర్షానికి కిందపడిపోయిన పాలీహౌజ్‌లను,పంటను పరిశీలిస్తున్న చేవెళ్ల మాజీ ఎంపి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి

**చేవెళ్ల, ఏప్రిల్ 28, ప్రభాతవార్త**
ఇటివల కురిసిన వర్షానికిపూర్తిగా దెబ్బతిన్న పంటలకు పంట నష్టంను అం దించాలని చేవెళ్ల మాజీ ఎంపి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు.ఇటివల కురిసిన వర్షానికి,గాలికి చేవెళ్ల మండలం చన్‌వల్లి గ్రామానికి చేందిన రైతులు రాము లు, నరసిహులు, కమ్మరి వెంకటేష్, పోలీస్ మధుసూదన్‌రెడ్డి, బాలపల్లి సత్తిరెడ్డి, క్రిష్టారెడ్డిల పాలీ హౌజ్‌లు కుప్పకూలిపోయాయి. కింద పడిపోయిన పంటలను,పాలీహౌజ్‌లను శుక్రవారం చేవెళ్ల మాజీ ఎంపి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగాచేవెళ్ల మాజీ ఎంపి కొండ విశ్వేశ్వర్‌రెడ్డి మా ట్లాడుతూ వర్షానికి నష్టపోయిన పంటలకు నష్ట పరిహారం అందించాలన్నా రు. పంటనష్టంను ప్రభుత్వం అంచనవేయాలన్నారు.రైతులు సమస్యలను పట్టించుకోకుండా ప్రభుత్వ చోద్యం చూస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు ప్రకాష్, చేవెళ్ల మండల పార్టీ అద్యక్షుడు దేవర పాండు రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి,సీనియన్‌నాయకులు అల్లాడ శ్రీనివాస్ రెడ్డి, గుడిపల్లి నితీష్‌రెడ్డి, ఎర్రవల్లి అశోక్, బండారు చంద్రశేఖర్‌రెడ్డి,అల్లాడ అభిషేక్‌రెడ్డి,బాల్‌రెడ్డి, శ్రీను, రవీందర్,శ్రీపాల్‌రెడ్డి, నరేష్‌కుమార్, సందీప్‌గౌడ్,జైసింహధనుష్, క్రిష్టా తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఎంసెట్ కోచింగ్ ఇవ్వడం అభినందనీయం

**-రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్**



**తాండూరు టౌన్ ఏప్రిల్28,ప్రభాతవార్త :** తాండూరు ముస్లిం వెల్ఫేర్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఫ్రీగా ఎంసెట్ కోచింగ్ ఇవ్వడం అభినందనీయమని రాష్ట్ర బిసి కమిషన్ మెంబర్ శుభప్రద్ పటేల్ అన్నారు. తాండూరు సమద్ ఫంక్షన్ హాల్‌లో కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు శుభప్రద్ పటేల్ ఉచితంగా నోట్ బుక్స్‌ను పంపిణీ చేశారు.ఈ సందర్బంగా శుభప్రద్ పటేల్ మాట్లాడుతూ...పట్టుదలతో శ్రమించి,అవకాశాలను సద్విని యోగం చేసుకోవాలని అప్పుడే అనుకున్న లక్ష్యాలను చేరుకోగలమని అన్నా రు.శిక్షణ కోసం వేలాది రూపాయల ఫీజులు చెల్లించలేక ఇబ్బందులు పడే పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఉచిత కోచింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ముస్లిం వెల్ఫేర్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్‌ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మరింతగా శ్రమించి మీ కలను నిజం చేసుకోవాల ని ఆయన ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో తాండూరు ముస్లిం వెల్ఫేర్ జన రల్ సెక్రటరీ ఖాలేద్,షఫీఉల్లా,కౌన్సిలర్ అబ్దుల్ ఖవీ,నాయకులు అజార్, అబ్దుల్ సలీం,అబ్దుల్ మజీద్,అబ్దుల్ సలీం,సాజిద్, అసద్,ఉస్మాన్, గనీ, ఉపాధ్యాయులు,పర్వాద రామకృష్ణ,శుభప్రద్ పటేల్ యువసేన సభ్యులు శ్రీశై లం,భాను,బాలు యాదవ్,విజయ్,హరీష్,తదితరులు పాల్గొన్నారు.

## మోకిలలో వేసవి కాలపు వాలీబాల్ శిక్షణ శిబిరం



వాలీబాల్ శిక్షణ ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం

**శంకర్‌పల్లి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :**
శంకర్‌పల్లి మండలం మోకిల గ్రామంలోని రైతువేదిక వద్ద గల తెలంగాణ క్రీడ ప్రాంగణంలో మే 1వ తేది నుండి జూన్ 1వ తేది వరకు వేసవి కాలపు వాలీబాల్ శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ గ్రామ సర్పంచ్ పి.సుమిత్ర మోహన్‌రెడ్డి, ఎంపీటీసీ సరితరాజునాయక్ తెలిపారు. శుక్రవారం విలేకరుల తో మాట్లాడుతూ.... నెల రోజులు వరకు ప్రతిరోజు ఉదయం 5:30 నుండి 8గంటల వరకు వాలీబాల్ క్రీడలు జరుగుతాయన్నారు. ఈ వాలీబాల్ శిక్షణ శిబిరానికి శిక్షకులుగా హైదరాబాద్‌లోని బండ్లగూడకు చెందిన జాతీయ వాలీ బాల్ సీనియర్ క్రీడాకారుడు శ్రీనాథ్‌రెడ్డి వ్యవహరిస్తారన్నారు. ఈ శిక్షణ శిబి రానికి ఇంచార్జిగా సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు పాపగారి ఆశీర్వాదం వ్యవహారిస్తారన్నారు. మండలంలోని ఆసక్తిగల యువతి, యువకులు వాలీబా ల్ పాల్గొనవచ్చని వారన్నారు. ఈ శిక్షణ శిబిరంలో పాల్గొనే వారికి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ తరపున ప్రశంసా పత్రాలతో పాటు, దాతల సహకా రంతో టోర్నమెంట్‌లో పాల్గొనే వారికి క్రీడా దుస్తులు, ట్రోఫీలతో పాటు నగ దు బహుమతిని అందిస్తామన్నారు. వివరాలకు 9848416355. 9948 404731 ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు. ఈకార్యక్రమంలో మోకిల ఉపసర్పంచ్ జి.రాజు పాల్గొన్నారు.

## క్రీడలు మానసికోల్లాసాన్ని పెంపొందిస్తాయి

**ఆమనగల్లు, ఏప్రిల్28, ప్రభాతవార్త:**
దేహధారుధ్యంతోపాటు క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని ఆమనగల్లు అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఒగ్గు మహేశ్ అన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తిని కనబర్చాలని ఆటలతో శారీరక ప్రయో జనాలు పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలో శుక్రవా రం ఆమనగల్లు బ్యాడ్మింటన్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ప్రారంభమైన మం డల స్థాయి షెటిల్ టోర్నమెంట్‌ను క్లబ్ అధ్యక్షుడు కృష్ణానాయక్‌తో కలిసి మహేశ్ టాస్ వేసి ప్రారంభించారు. ఈసందర్భంగా మహేశ్ మాహేశ్ మాట్లా డుతూ అన్ని రంగాలతోపాటు క్రీడారంగాలలో కూడా ప్రపంచ ఖ్యాతి గడించ వచ్చున్నారు. ప్రతిభ కల్గిన క్రీడాకారులు వెలుగులోకి రావడానికి టోర్నమెం ట్‌లు దోహదపడుతాయని ఆయన అన్నారు. గెలుపోటములు సమానంగా స్వీకరించి ఆహ్లాదకరమైన వాతావరణంలో క్రీడాకారులు తమ ప్రతిభాపాట వాలను ప్రదర్శించాలని సూచించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి కొత్ర మల్లేశ్, కోశాధికారి రవినాయక్, ఉపాధ్యక్షుడు జికె. తిరుపతి, నాగ భూషణం, ఎంగలి ప్రసాద్, జంగయ్య, జగన్, పవన్, దేవేందర్, మన్నగిరి, శివకుమార్, చరణ్, శ్రీకాంత్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడలను ప్రారంభిస్తున్న అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు ఒగ్గు మహేశ్